శుక్రవారం,
21 మే 2021

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 04
సంచిక : 81
పేజీలు: 4
వెల: రూ.3/-

Website: www.subhatelangana.in

RNI No: TELTEL/2017/72695

శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్


Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar.

ఇంటివద్దే.. కోవిడ్ పరీక్ష

5 నిమిషాల్లోనే ఫలితం

అందుబాటులోకి రానున్న మైలాబ్ కోవిడ్ సెల్ఫ్ టెస్టింగ్ కిట్

ఆమోదం తెలిపిన ఐసీఎంఆర్



న్యూఢిల్లీ,మే20 : దేశవ్యాప్తంగా రోజుకో కొత్త రూపంతో విరుచుకుపడుతున్న కరోనా మహమ్మారి పరీక్షల విషయంలో కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ర్యాపిడ్ యాంటిజెన్ టెస్టు

మిగతా 2లో...

అభాసు పాలవుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియ



నిత్యం వ్యాక్సిన్ కోసం ప్రజలు పడిగాపులు

ఉత్పత్తి సామర్థ్యం పెంచే చర్యల్లో కానరాని జోరు


దేశంలో కరోనా వ్యాక్సిన్ కొరత తీవ్రతతో ప్రజల్లో కరోనా వ్యాప్తి పెరుగుతోంది. ఓ వైపు వ్యాక్సిన్ వేసుకోమని పదేపదే ప్రచారం చేస్తున్న కేంద్రం ప్రజలకు అందుబాటులో వ్యాక్సిన్ ఉంచడంలో పూర్తిగా విఫలమయ్యింది. దీనిపై ఓ కార్యాచరణ, ప్రణాళిక లేకుండా వ్యాక్సిన్ ప్రక్రియ సాగుతోంది. దీంతో వాక్సిన్ అవసరం, కొరత తీవ్ర స్థాయికి చేరింది. పలు రాష్ట్ర ప్రభుత్వాలను ఆందోళనకు గురిచేస్తోంది. నిత్యం ప్రజల రాకతో ఒత్తిడి వాతావరణం పెంచుతోంది. మాకు తగినంత వ్యాక్సిన్ సరఫరా చేయండని దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు కేంద్రాన్ని నిత్యం వేడుకుంటున్నాయి. నేరుగా సరఫరా చేయండని టీకా ఉత్పత్తి కంపెనీలను కోరుతున్నాయి. కేంద్ర కేటాయింపుల ప్రకారం, దాదాపు పదిహేను రాష్ట్రాలకు నేరుగా టీకామందు పంపిణీ చేస్తున్నామని ఉత్పత్తిదారులు పేర్కొంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశ అవసరాలకు తగ్గట్లుగా ఉత్పత్తి చేయలేమని వ్యాక్సిన్ సంస్థలు భారత్ బయోటెక్,సీరం సంస్థలు ప్రకటించాయి. అలాగే రష్యా ఉత్పత్తి సంస్థ నుంచి స్పుత్నిక్ కూడా వచ్చేస్తోంది. కానీ, అవసరాలకు సరిపడా ఉత్పత్తిలేక, కోరిన మేర సరఫరా జరుగటం లేదు.

న్యూఢిల్లీ,మే20 : కేంద్రం ఏమీ చేయలేని అచేతన స్థితిలో ఉంది. సెకంట్ డోస్ వేయడానికి కూడా సరిపడా అందడం లేదు.. ఇకపోతే వ్యాక్సిన్ ధరలను పరిశీలిస్తే కేంద్రానికో ధర, రాష్ట్రప్రభుత్వాలకొక ధర, ప్రయివేటు సంస్థలకింకో ధర... వివాదాస్ప దమైంది. సుప్రీం కూడా దీనిని తప్పుబట్టింది. దీన్ని పునస్సమీక్షించమని రాష్ట్రాలు కోరుతున్నాయి. ధర పక్కన పెడితే, అవసరాలు తీర్చేలా సరఫరా చేయాలని అడుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు ఓ అడుగు ముందుకు వేసి, గ్లోబల్ టెండర్ల ద్వారా టీకా మందును అంతర్జాతీయ ఉత్పత్తిదారుల నుంచి సమకూర్చుకునే యత్నాల్లో పడ్డాయి. ఆయా కంపెనీల టీకా మందుకు దేశంలో అనుమతి అంశం నుంచి, గ్లోబల్ టెండర్ల పక్రియ సాధకబాధకాల వరకు... రాష్ట్ర అధికారులు ఇప్పుడు కేంద్ర ఉన్నతాధికారులతో సంప్రదిస్తున్నారు. వ్యాక్సిన్ ఉత్పత్తి పక్రియ వేగం పెంచకుంటే రెండో ఉధృతిని తట్టుకోవడం కష్టమని నిపుణులూ హెచ్చరిస్తున్నారు. దేశ ప్రధాన శాస్త్రసలహాదారు చెప్పినట్టు, కోవిడ్ మూడో ఉధృతి ముంచుకు వచ్చే ప్రమాదమూ ఉంది. అది మొదలవక ముందే పరిస్థితిని అదుపులోకి తెచ్చుకోవాలంటే వైరస్ వ్యాప్తి నిలువరించడం ఎంత ముఖ్యమో, టీకా పక్రియను పూర్తి చేయడం అంతే ముఖ్యమన్నది నిపుణుల హెచ్చరికగా ఉంది. ఇకపోతే వేర్వేరు కారణాల వల్ల టీకాలిచ్చే పక్రియ దేశంలో మందగించింది. చివరకు, 18 ఏళ్ల పైబడ్డ వారికి మే1 నుంచి టీకా ఇవ్వాలన్న కేంద్ర నిర్ణయం నీరుగారింది. చాలా రాష్ట్రాల్లో 45 ఏళ్ల పైబడ్డ వారికి తొలిదశ టీకా ఇచ్చే పక్రియ

మిగతా 2లో...

బ్లాక్ ఫంగస్‌పై కేంద్రం కీలక ప్రకటన

అంటు వ్యాధిగా గుర్తించాలంటూ రాష్ట్రాలకు లేఖ



న్యూఢిల్లీ,మే20 : ఒక వైపు కరోనా మహమ్మారి విజృంభిస్తుందటే మరో వైపు బ్లాక్ ఫంగస్ మరింత భయపెడుతోంది. ఏదాది కాలంగా జనాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కరోనా మహమ్మారి.. ఈ ఏదాది సెకండ్‌వేవ్ తీవ్ర స్థాయిలో వ్యాపిస్తోంది. ఇక దీనికి తోడు బ్లాక్ ఫంగస్ వచ్చి చేరింది. దీని వల్ల కొందరి ప్రాణాలు సైతం

మిగతా 2లో...

నోటిఫైబుల్ వ్యాధిగా బ్లాక్ ఫంగస్

ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,మే 20 : బ్లాక్ ఫంగస్‌ని నోటిఫైబుల్ వ్యాధిగా తెలంగాణ సర్కారు ప్రకటించింది. రాష్ట్రంలో ఎక్కడ బ్లాక్ ఫంగస్ కేసులు నమోదైనా తప్పక ప్రభుత్వానికి సమాచారం అందించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు అన్నింటికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని సర్కారు పేర్కొంది. ప్రతి రోజూ ఆయా ఆస్పత్రుల్లో నమోదైన, బ్లాక్ ఫంగస్ అనుమానిత లక్షణాలు ఉన్న వారి వివారాలు ఆరోగ్య శాఖకు అందించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇకపోతే రాజస్థాన్ ప్రభుత్వం బ్లాక్ ఫంగస్‌ను అంటువ్యాధిగా ప్రకటించింది.

మరో ఫంగస్ ముప్పు

దేశంలో వైట్ ఫంగస్ కేసులు నమోదు



న్యూఢిల్లీ,మే20 : బ్లాక్ ఫంగస్ నే కాదు..ఇప్పుడు వైట్ ఫంగస్ కూడా జనాన్ని భయపెడుతోంది. ఇప్పుడు దేశమంతటా కోవిడ్‌తో పాటు బ్లాక్ ఫంగస్ టెన్షన్ పుట్టిస్తోంది. తాజాగా దేశంలో వైట్ ఫంగస్ కేసులు కూడా

మిగతా 2లో...

నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



హైదరాబాద్,మే20 : తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి ఫలితాలు శుక్రవారం వెల్లడి కానున్నాయి. నేడు వెలువడనున్న ఫలితాల్లో

మిగతా 2లో...



ఇంటివద్దే.. కోవిడ్ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

కిట్ల గురించి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ కీలక ప్రకటన చేసింది. కరోనా లక్షణాలున్న వ్యక్తులు, ఆర్‌టీపీసీఆర్ పరీక్షలో పాజిటివ్‌గా తేలిన వారిని కాంటాక్ట్ అయిన వ్యక్తులకు మాత్రమే ర్యాపిడ్ యాంటీజెన్ టెస్టు కిట్లను వాడాలని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. యాంటీజెన్ కిట్ల ద్వారా పాజిటివ్‌గా తేలిన వారందరినీ పాజిటివ్‌గా పరిగణించవచ్చని పేర్కొంది. అయితే, వారికి మళ్లీ పరీక్షలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. యాంటీజెన్ టెస్టు కిట్ ద్వారా నెగెటివ్‌గా తేలి.. లక్షణాలున్న



వ్యక్తులందరూ వెంటనే ఆర్‌టీపీసీఆర్ పరీక్షను చేయించుకోవాలని సూచించింది. కోవిడ్ నిర్ధారణ పరీక్షల్లో మరో కీలక మార్పులు తీసుకువచ్చింది కేంద్ర వైద్యారోగ్య శాఖ. ఇప్పటివరకు కేవలం ప్రభుత్వ, ప్రైవేటు కేంద్రాల్లోనే కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తుండగా.. లక్షణాలున్న వ్యక్తి ఇంటి వద్దే స్వయంగా కొవిడ్ నిర్ధారణ పరీక్ష చేసుకునే వెసులుబాటు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకోసం కోవిసేల్ఫ్ పేరుతో మైల్యాబ్ రూపొందించిన యాంటీజెన్ టెస్ట్ కిట్‌కు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఆమోదం తెలిపింది. దీంతో మరికొన్ని రోజుల్లోనే ఈ కిట్ విస్తృతంగా మార్కెట్‌లోకి అందుబాటులోకి రానుంది. పుణెకు చెందిన మైల్యాబ్ రూపొందించిన ఈ కిట్‌లో కోవిడ్ నిర్ధారణ పరీక్షకు కావాల్సిన ఓ ద్రవపదార్థంతో కూడిన ట్యూబ్, శాంపిల్ సేకరణకు స్వాబ్, టెస్ట్ కార్డుతో పాటు పరీక్ష పూర్తైన తర్వాత వీటిని సురక్షిత విధానంలో పడేసేందుకు ప్రత్యేక కవరు ఉంటాయి. పరీక్ష ప్రారంభించే ముందు మైల్యాబ్ రూపొందించిన కొవిసెల్ఫ్ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని వివరాలను పూర్తిచేయాల్సి ఉంటుంది.

నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



మొదటిపేజీ తరువాయి..

ఎఫ్ఏ-1 మార్కుల ఆధారంగా గ్రేడ్లు కేటాయించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. పదో తరగతి ఫలితాల విడుదలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పచ్చజెండా ఊపారు. అధికారులు పంపిన దస్త్రంపై మంత్రి సంతకం చేశారు. కరోనా కారణంగా ప్రభుత్వం టెన్త్ పరీక్షలను రద్దు చేసిన విషయం తెలిసిందే.

మరో ఫంగస్ ముప్పు

మొదటిపేజీ తరువాయి..

నమోదవుతున్నాయి. బ్లాక్ ఫంగస్ కన్నా వైట్ ఫంగస్ ప్రమాదకరం కావడం ఆందోళన కలిగిస్తోంది. వైస్ ఫంగస్ బారినపడుతున్న పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. బిహార్‌లోని పాట్నా మెడికల్ కాలేజీలో నాలుగు వైట్ ఫంగస్ కేసులు నమోదయ్యాయి. పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు చెందిన మైక్రో బయాలజీ హెడ్ డాక్టర్ ఎస్ ఎన్ సింగ్ ఈ వైట్ ఫంగస్ కేసులు గుర్తించారు. ఈ ప్రాణాంతక వైట్ ఫంగస్ ఊపిరితిత్తులను దెబ్బతీస్తోంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే ప్రమాదమేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యాధి ముదిరితే ఇది ఊపిరితిత్తుల నుంచి గోళ్లు, చర్మం, కడుపు, మూత్రపిండాలు, మెదడు, మర్మాంగాలు, నోటికి వ్యాపించే ప్రమాదముంది. కరోనా లక్షణాలతో ఉన్న నలుగురు వ్యక్తులకు పరీక్షలు నిర్వహించారు. కరోనా రోగులకు చేసిన రాపిడ్ యాంటిజెన్, రాపిడ్ యాంటీబాడీ, ఆర్టీ-పిసిఆర్ పరీక్షలు నిర్వహించారు. అన్నీ పరీక్షల్లో నెగటివ్ గా రిపోర్టులు వచ్చాయి. అయితే వీరిలో కరోనా లక్షణాలు ఎక్కువగా ఉన్నందున మరోసారి హెచ్ ఆర్ సిటీ పరీక్ష నిర్వహించారు. మరోసారి వచ్చిన ఫలితాల్లోను కరోనా నెగెటివ్‌గా రిపోర్ట్ వచ్చింది. ఈసారి మ్యూకస్ కల్చర్‌ను పరీక్షించారు. ఈ పరీక్షల్లో వైట్ ఫంగస్ బయటపడింది. ఊపిరితిత్తుల్లో వైట్ ఫంగస్‌ను గుర్తించి వెంటనే యాంటి ఫంగల్ డ్రగ్స్ ఇచ్చారు వైద్యులు. సకాలంలో చికిత్స మొదలుపెట్టడంతో బాధితులు కోలుకుంటున్నారు. ప్రారంభ దశలోనే వైట్ ఫంగస్‌ను గుర్తించి, చికిత్స మొదలుపెడితే ప్రమాదమేమీ లేదంటున్నారు నిపుణులు. కానీ అలస్యంగా గుర్తిస్తే మాత్రం ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. %కోవిడ్ నుంచి కోలుకున్న వారిలో బ్లాక్ ఫంగస్ వస్తోంది. వైట్ ఫంగస్ మాత్రం కరోనా లక్షణాలున్న వారిలో బయటపడుతోంది. వైట్ ఫంగస్%్ల% బ్లాక్ ఫంగస్ కన్నా ప్రమాదకరమని పాట్నా మెడికల్ కాలేజి వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒకరిలో కరోనా లక్షణాలు ఎక్కువగా కనిపించినా%్ల %పరీక్షల్లో నెగెటివ్ వస్తే మాత్రం వైట్ ఫంగస్‌కు సంబంధించిన పరీక్షలు తప్పనిసరి అంటున్నారు. ఇందు కోసం వీరికి మ్యూకస్ కల్చర్ పరీక్ష చేయించాలని సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి పరీక్షలు మస్ట్ అంటున్నారు. డయాబెటిస్ రోగులు, చాలా కాలంగా స్టెరాయిడ్స్ తీసుకుంటున్న వారికి ఎక్కువగా వైట్ ఫంగస్ బారినపడే అవకాశం ఉందంటున్నారు. బిహార్‌లో బ్లాక్ ఫంగస్ కేసులు పెరుగుతుండగా%్ల%ఇప్పుడు వైట్ ఫంగస్ కేసులు వెలుగులోకి రావడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

అభాసు పాలవుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

వాయిదా పడింది. పేర్లు నమోదు చేసుకొని, ఎక్కడి కక్కడ టీకా కోసం నిరీక్షిస్తున్నారు. తాజాగా కేటాయించిన కోటాలను కూడా, తొలి డోసు టీకా తీసుకొని రెండో డోసు నిరీక్షణలో ఉన్నవారికి ప్రాధాన్యతా క్రమంలో ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వులిచ్చింది. అరకొరగా అందుతున్న టీకామందుతో... ఇప్పుడా పక్రియ కుంటినడకన సాగుతోంది. తొలిడోసు, మలిడోసు నడుమ నిర్దిష్ట గడువు ముగిసినా ప్రమాదమేమీ లేదని, చిన్న పాటి జాఫ్యం వల్ల తొలిడోసు నిరుపయోగమేమీ కాదని, అవగాహన కల్పిస్తూ జనాన్ని ఊరడించాల్సి వస్తోంది. రెండో డోసుపై వ్యవధిని పెంచుతూ ప్రకటనలు ఇస్తున్నారు. సరైన వ్యూహం, ముందు చూపు కొరవడటం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని చెప్ఉకోవాలి.ఇజ్రాయల్ వంద శాతం టీకామందు వేసి, దేశ ప్రజలెవరూ ఇక మాస్క్‌లు ధరించనవసరం లేదని ప్రకటించింది. ఈ నెలలో టీకా మందు ఉత్పత్తి పెంచి,సెప్టెంబరు నాటికి పూర్తిస్థాయికి చేరుకుంటామని దేశంలో ఉత్పత్తి చేస్తున్న భారత్ సీరమ్ , భారత్ బయోటిక్ కంపెనీలు చెబుతున్నాయి. ఆ రెండు కంపెనీలకే ఎందుకు పరిమితం కావాలి? అన్న ప్రశ్నకు పాలకుల నుంచి సమాధానం లేదు. దేశంలో హక్కులున్న రెండు కంపెనీలు, సామర్థ్యం కలిగిన ఇతర కంపెనీలకు సాంకేతికత బదలాయించేలా చూడమని ఏపీ, ఢిల్లీ ముఖ్యమంత్రులు ప్రధానిని కోరారు.

అకాలఅ వర్షంతో అన్నదాతల ఆగం

తడిసిన ధాన్యంతో రైతుల్లో ఆందోళన



హైదరాబాద్,మే20 :అకాల వర్షాలు రైతుల పంటలను ఆగం చేస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామని వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువచ్చిన ధాన్యం తడి ముద్దయ్యింది. రాశుల పోసిన ధాన్యం, బస్తాలు పెద్ద ఎత్తున తడిసిపోయాయి. దీంతో రైతులు ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.జనగామ జిల్లా కేంద్రంలో గురువారం తెల్లవారుజామున భారీ వాన కురిసింది. ఓ వైపు అకాల వర్షాలు రైతులను ఇబ్బందులు పెడుతుంటే అధికారులు సమయస్ఫూర్తితో పనిచేయాలని, జాఫ్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు. రవాణాలో ఇబ్బందులు ఉండకుండ ధాన్యం తరలింపుపైనే దృష్టి పెట్టాలని అన్నారు. రైతులు ధాన్యంపై టార్పాలిన్‌లను కప్పి ఉంచుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈదురుగాలివానలకు మామిడి కాయలునేల రాలాయి. దీంతో ఉన్న మామిడిని అమ్ముకుందామంటే ధర రావడం లేదని వాపోయారు.

నేడు వరంగల్ ఎంజిఎంకు సీఎం కేసీఆర్

సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకున్న మంత్రులు

జిల్లాల్లో ఆస్పత్రులను సందర్శించి రోగుల్లో భరోసా

నిత్యం జిల్లా ఆస్పత్రులను సందర్శిస్తున్న మంత్రులు



హైదరాబాద్,మే20 : హైదరాబాద్ గాందీ ఆస్పత్రిలని సందర్శించి కరోనా రోగుల్లో భరోసా నింపిన సిఎం కెసిఆర్ శుక్రవారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించనున్నట్లు తెలుస్తోంది. రోగుల్లో ఆత్మ స్థయిర్యం నింపేలా సిఎం కెసిఆర్ ఆస్పత్రిని సందర్శిస్తారని సమాచారం.. కరోనా బారిన పడిన వారికి మరింత మెరుగైన వైద్యం లక్ష్యంగా సీఎం చర్యలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఆసుపత్రు లను ముఖ్యమంత్రి కేసీఆర్ సందర్శించనున్నారు. బుధవారం గాంధీ ఆసుపత్రిని సందర్శించి కొవిడ్ రోగులతో మాట్లాడారు. కేసీఆర్‌తో పాటు మంత్రి హరీష్ రావు సైతం వరంగల్ వెళ్లే అవకాశం ఉందని అంటున్నారు. ఇకపోతే తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మంత్రులు తమ పరిధిలో ఉన్న ఆస్పత్రులను సందర్శించి కరోనా వైద్యంపై ఆరా తీస్తున్నారు. కరోనా రోగులకు ధైర్యం చెబుతున్నారు. కామారెడ్డి కొవిడ్ చికిత్స పొందుతున్న వారి దగ్గరికి ఎప్పటికప్పుడు వెళ్తూ వైద్య సిబ్బంది మనోధైర్యం కల్పించాలని డాక్టర్లు, నర్సులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు. గురువారం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను మంత్రి తనిఖీ చేశారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ..మీరు అందిస్తున్న చికిత్స కంటే మీరు కల్పించే భరోసాతోనే బాధితులు త్వరగా కోలుకుంటారని మంత్రి అన్నారు. అలాగే కొవిడ్ వార్డులో విధుల్లో ఉన్నవారు ఐదుగురు పేషంట్స్ కి ఒకరు బాధ్యులుగా ఉండాలన్నారు. అలా ఐదుగురికి ఒకరు మానిటరింగ్ చేయడం వల్ల పేషంట్ పరిస్థితి కచ్చిత అంచనా మీకు తెలుస్తుందన్నారు. ప్రతి గంటకు ఒక్కసారి పేషంట్ కండిషన్ రికార్డ్ చేయాలని సూచించారు. ఇకపోతే మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని మంత్రి హరీష్ రావు గురువారం సందర్శించారు. కొవిడ్ బాధితులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. జిల్లా ఆస్పత్రిలో 219 రెమ్‌డెసివర్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మెదక్ జిల్లాలో సరిపడ ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పేద ప్రజలు ప్రైవేటు ఆస్పత్రిలో చేరి డబ్బులు వృథా చేసుకోవద్దు అని సూచించారు. ప్రాణాలను పణంగా పెట్టి పనులు చేస్తున్న వైద్య సిబ్బందిని మంత్రి హరీష్ రావు అభినందిం చారు. నిత్యావసర సరుకుల కోసం



వచ్చేవారు ఇంటికి ఒక్కరే బయటకు వచ్చి తీసుకుని వెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ కొరత గురించి మాట్లాడం జరిగిందని, త్వరలోనే వ్యాక్సిన్ అన్ని వయసుల వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ పట్ల అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు మంత్రి హరీష్‌రావు ఆదేశాలు జారీ చేశారు. ఇకపోతే మనోధైర్యమే అసలైన మందు అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా బాధితులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుంద న్నారు. గురువారం వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలను సందర్శించి కొవిడ్ రోగులను పరామర్శిం చారు. వారి యోగక్షేమాలు తెలుసు కున్నారు. మంత్రి కరోనా రోగులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొవిడ్ రోగులకు అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వం అందుబాటులో ఉంచాయన్నారు.ఎట్టి పరిస్థితిలోను మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తూ మాస్క్ వేసుకొని భౌతిక దూరం పాటించటం వల్ల కరోనాను కట్టడి చేయవచ్చన్నారు. ఒకవేళ కోవిడ్ వచ్చినా వెంటనే వైద్యం తీసుకొని హోం ఐసోలేషన్ లో ఉంటే త్వరగా బయట పడతారన్నారు. లాక్‌డౌన్‌తో మంచి ఫలితాలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దవాఖానల్లో డాక్టర్లు, నర్సులు, టెక్నీషియన్ లు, వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు చాలా బాగా పని చేస్తూ రోగులకు సేవలు చేస్తున్నరని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్డీవో అమరేందర్, దవాఖాన ఆర్ఎంవో చైతన్య గౌడ్, సూపరింటెండెంట్ హరీష్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. కరోనా చికిత్సకు అవసరమైన ఆక్సిజన్ కొరత రాకుండా సీఎం కేసీఆర్ పటిష్టమైన చర్యలు చేపడుతున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అందులో భాగంగానే స్ట్రీనిధి ద్వారా రూ.50లక్షల విలువైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు రాష్ట్రంలోని 8ప్రభుత్వ దవాఖానలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ లోని టిమ్స్ దవాఖానకు-10, వరంగల్‌లోని ఎంజీఎం-5, వరంగల్ రూరల్ జిల్లాలోని రాయపర్తి, పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు-4 చొప్పున మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ దవాఖానకు-10, జనగామ జిల్లాలోని కొడకండ, పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 3 చొప్పున, దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి-4 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. కొవిడ్ పాజిటివ్ రాగానే ఆందోళన చెందవద్దని, ధైర్యం కోల్పోకుండా సరైన చికిత్స తీసుకుంటే కొవిడ్ నుంచి కోలుకోవడం కష్టంకాదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. 104 ఏళ్ల ముసలమ్మ కూడా కొవిడ్ నుంచి కోలుకుందని చెప్పారు. జిల్లాలోని కొత్తగూడ, గంగారంలలో కొవిడ్ వార్డులను మంత్రి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కుమారి బిందు, ఎస్పీ సంద్యాల కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఇతర అధికారులు, నేతలతో కలిసి సందర్శించారు. కొవిడ్ వార్డులలో ఉన్న వసతులు పరిశీలించారు. కొవిడ్ రోగులను పరామర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. రోగులకు పండ్లను పంపిణీ చేశారు. గ్రామాల్లో కొవిడ్ కట్టడి కోసం గ్రామ కమిటీలు చేస్తున్న పనిని ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో పంపించాలని ఆదేశించారు.

బ్లాక్ ఫంగస్‌పై కేంద్రం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

పోయాయి. కోవిడ్ నుంచి కోలుకున్న వారిని వణికిస్తున్న బ్లాక్ ఫంగస్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. బ్లాక్ ఫంగస్‌ను అంటు వ్యాధిగా గుర్తించాలని రాష్ట్రాలకు లేఖ రాస్తూ పలు సూచనలు చేసింది. ఇటువంటి కేసులను గుర్తించిన వెంటనే వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ ఫంగస్ కేసులు ఎక్కువగా ఉన్నది భారత్‌లోనే అని చెప్పేసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా బ్లాక్ ఫంగస్ హడలెత్తిస్తోంది. దీనికి సరైన మెడిసిన్ అందుబాటులో లేకపోవడంతో వ్యాధి సోకిన వారు మరింత భయాందోళనకు గురవుతున్నారు. దేశంలో ఓ వైపు కరోనావైరస్ విజృంభిస్తుంటే మరోవైపు బ్లాక్ ఫంగస్ కూడా భయాందోళనకు గురించేస్తోంది. రెండు మహమ్మారులు కూడా ప్రజలపై ముప్పేట దాడి చేస్తుండటంతో అంతటా ఆందోళన నెలకొంది. అయితే.. ఎక్కువగా బ్లాక్ ఫంగస్ (మ్యూకోర్‌మైకోసిస్) కోవిడ్ నుంచి కోలుకున్న వారిని చుట్టుముడుతోంది. ఈ నేపథ్యంలో మ్యూకోర్‌మైకోసిస్ (బ్లాక్ ఫంగస్) ను రాజస్థాన్ ప్రభుత్వం అంటువ్యాధిగా ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 100కు పైగా బ్లాక్ ఫంగస్ కేసులు ఉన్నాయి. అయితే వీరందరికీ చికిత్స అందించేందుకు ప్రభుత్వం జైపూర్‌లోని సవాయ్‌మన్ సింగ్ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును కేటాయించింది. ఈ మేరకు రాజస్థాన్ ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అఖిల్ అరోరా బ్లాక్ ఫంగస్‌ను అంటువ్యాధిగా పేర్కొంటూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మెగాస్టార్ చిరంజీవి సంచలన ప్రకటన

ఆక్సిజన్ బ్యాంకుల ఏర్పాటుకు నిర్ణయం



హైదరాబాద్,మే20 : రక్తం దొరక్క ప్రాణాపాయ పరిస్థితుల్లో ఎవరూ మరణించకూడదనే సంకల్పంతో 1998 చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌ను ప్రారంభించిన నటుడు చిరంజీవి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ నుంచి అందిన రక్తంతో ఎంతోమంది ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. ఇప్పుడాయన మరో సంకల్పానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం దేశవాప్తంగా కరోనా బాధితులు రోజురోజుకి పెరుగుతున్నారు. మరణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. దీనికి కొంత కారణం ఆక్సిజన్ కొరత కూడా కారణ. దాని వల్ల ఎవరూ మరణించకూడదనే ఆలోచనతో ఆయన ఆక్సిజన్ బ్యాంక్‌ను తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి జిల్లాలోనూ నెలకొల్పాలని సంకల్పించారు. మరో వారం రోజుల్లో చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆక్సిజన్ బ్యాంక్ అందుబాటులోకి వస్తుందని రామ్‌చరణ్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. కార్యక్రమాలన్నీ రామ్‌చరణ్ మానిటర్ చేస్తారని, మెగా అభిమానులు కూడా దీనిలో భాగస్వాములు కానున్నారని చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ఓ ప్రకటనలో తెలిపింది. దీని కోసం ఓ ట్విట్టర్ ఖాతాను కూడా ప్రారంభించారు. ఇలా కరోనా బాధితులకు అండగా ఉండేందుకు మెగాస్టార్ చిరంజీవి ముందుకొచ్చారు. ఆక్సిజన్ కొరత దృష్ట్యా చిరంజీవి కీలక నిర్ణయం తీసుకున్నారు. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ ఆక్సిజన్ బ్యాంకులు వారం రోజుల్లోనే అందుబాటులోకి రానున్నాయి. ఆక్సిజన్ ట్యాంకుల నిర్వహణ బాధ్యతలను అభిమాన సంఘాల జిల్లా అధ్యక్షులకు అప్పగించనున్నారు.

సెకండ్‌వేవ్ మరింత ప్రభంజనం సృష్టించే ప్రమాదం

జపనీస్ బ్రోకరేజ్ సంస్థ నొమురా నివేదిక వెల్లడి

ముంబై,మే20 : భారత దేశంలో కోవిడ్-19 మహమ్మారి రెండో ప్రభంజనం ఆర్థికపరమైనదిగా కన్నా మానవతావాదపరమైనదిగా ఉందని జపనీస్ బ్రోకరేజ్ సంస్థ నొమురా నివేదిక పేర్కొంది.ఈ సంక్షోభ తీవ్రత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థ పనితీరు స్వల్ప కాలంలో ఎలా ఉందో పరిశీలించినపుడు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రతికూల ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని అంచనా వేసింది. గత ఏడాది దేశవ్యాప్తంగా అష్టదిగ్బంధనం విధించారని, అప్పటి పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థ పని తీరును పోల్చినపుడు ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థపై పడే ప్రతికూల ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని అంచనా వేసినట్లు నొమురా తెలిపింది. మార్చి త్రైమాసికంతో పోల్చుకుంటే జూన్ త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ కేవలం 3.8 శాతం మాత్రమే తగ్గుతుందని పేర్కొంది. ఈసారి అష్టదిగ్బంధనాలు తక్కువగా ఉన్నాయని, వీటికి కస్టమర్లు, వ్యాపార సంస్థలు అలవాటు పడ్డాయని తెలిపింది. అంతర్జాతీయ పరిస్థితులను పరిశీలించినపుడు కూడా ఇదే విషయం వెల్లడవుతోందని పేర్కొంది.

ప్రస్తుత లాక్‌డౌన్ మరొక ఆరు వారాలపాటు కొనసాగే అవకాశం ఉందని నొమురా అంచనా వేసింది. ప్రస్తుతం వ్యాక్సినేషన్ నత్తనడకన సాగుతున్నప్పటికీ, జూన్ తర్వాత వేగం పుంజుకుంటుందని పేర్కొంది. 2021 ముగిసే సరికి జనాభాలో సగం మందికి టీకాలు వేయడం పూర్తవుతుందని అంచనా వేసింది. సెప్టెంబర్ త్రైమాసికంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ ఊపందుకుంటుందని తెలిపింది. దీంతో దేశీయ వినియోగం పెరుగుతుందని పేర్కొంది.

కరోనా కరాళ నృత్యం చేస్తోన్న సర్కార్‌కు చీమ కుట్టినట్టినట్టైనా లేదు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేవు ఉచిత ట్రీట్‌మెంట్ ఎందుకు ఇవ్వరు కరోనా కట్టడిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం కాంగ్రెస్ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

కరోనా కరాళ నృత్యం చేస్తోన్న సర్కార్‌కు చీమ కుట్టినట్టినట్లయిన లేదన్నారు కాంగ్రెస్ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి. నివారణ చర్యలు ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేవని చెప్పారు. బెడ్లు ఉంటే ఆక్సిజన్ ఉండదు.. ఆక్సిజన్ ఉంటే బెడ్లు ఉండవని చెప్పారు. ఇక వెంటిలేటర్ల గురించి అయితే చెప్పక్కర్లేదని తెలిపారు. మరో సీనియర్ నేత జీవన్ రెడ్డి కూడా ప్రభుత్వ తీరును దుమ్మెత్తి పోశారు. వైరస్ నివారణ కోసం కేసీఆర్ సర్కార్ ఏం చర్యలు తీసుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. కరోనా నివారణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్ దిక్కుమాలిన స్కీం అన్నారని తెలిపారు. పక్క రాష్ట్రాల్లో కరోనాకు ఉచిత చికిత్స అందిన్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఉచితంగా వైద్యం అందించాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. నామమాత్రపు ఫీజుతో అంబులెన్స్ సర్వీసులు అందించాలని కోరారు. ప్రభుత్వాస్పత్రుల్లో వెంటిలేటర్లు లేవని, వాక్సినేషన్ ఎందుకు ఆగిపోయిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ అసమర్థతతో ప్రజలు ప్రాణాలు పోతున్నాయని ఉత్తమ్ ధ్వజమెత్తారు. ఇటు కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి కూడా ఫైరయ్యారు. కరోనాపై కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు చేతులెత్తేశాయని ఆయన ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆస్పత్రులతో ప్రభుత్వం లాలూచీ పడుతోందని ఆరోపించారు. ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ అరికట్టే జీవో అమలు కావట్లేకపోవడం శోచనీయం అని చెప్పారు. కరోనా, బ్లాక్ ఫంగస్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలని డిమాండ్ చేశారు. కేసుల సంఖ్య తక్కువ చూపడానికే టెస్టులు చేయట్లేదని జీవన్‌రెడ్డి తప్పుబట్టారు. కరోనా కట్టడిలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. ఆయుస్మాన్ భారత్ కన్నా ఆరోగ్యశ్రీ మేలన్న సీఎం కేసీఆర్ ఇప్పుడెందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ నిర్ణయంపై ఇంత ఆలస్యం ఎందుకు చేశారని నిలదీశారు. కొవిడ్ కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే సరైన నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొవిడ్ బారిన పడి ఏడాది కాలంగా ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చకపోవడం.. ఇన్ని రోజులు ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయకపోవడం వల్ల వేల మంది ప్రజలు నష్టపోయారని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు.

లాక్‌డౌన్ ఆంక్షలు గాలికొదిలిన జనం

రంగంలోకి దిగి కఠనంగా వ్యవహరించిన పోలీసులు

ఎక్కడిక్కడే చెక్ పోస్టులతో వాహనాల తనిఖీలు

అనుమతి లేకుండా బయటకు వచ్చి వారిపై చర్యలు

అనేక వాహనాలను సీజ్ చేసి, ఫైన్ విధించిన పోలీసులు



హైదరాబాద్,మే 20 : కరోనా తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ పక్కాగా,కఠినంగా అమలు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఎక్కడిక్కడ చెక్ పోస్టులు పెట్టి వాహనాలను చెక్ చేశారు. అనవసరంగా రోడ్లపైకి వచ్చిన వాహనాలను సీజ్ చేశారు. ఉదయం మినహాయింపు సమయాల్లో కూడా రోడ్ల మీద భారీగా వాహనాలు తిరుగుతున్నాయి. దీంతో లాక్‌డౌన్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు పోలీస్‌శాఖ స్పష్టం చేసింది. విచ్చలవిడిగా వాహనాలు రోడ్లపై రావడంపై డీజీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటల తర్వాత రోడ్లకి వచ్చే వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేయాలని, ఆధారాలు లేకుంటే కేసులు నమోదు చేసి....వాహనాలు సీజ్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు లాక్‌డౌన్‌ను పటిష్టంగా అమలు చేయాలని డీజీపీ మహేందర్ రెడ్డి పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. నాలుగు గంటల సడలింపుతో రోడ్లపైకి విచ్చల విడిగా వందలాది వాహనాలు వస్తున్నాయి. దీంతో బేగంపేట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. రెండు కిలో మీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో రెండు అంబులెన్స్‌లు చిక్కుకున్నాయి. రిలాక్సేషన్ తరువాత కూడా అనుమతి లేకుండా రోడ్లపైకి వచ్చిన వాహనాలను పోలీసులు సీజ్ చేసారు. షేక్ పేట్ టు టోలి చౌకి మార్గంలో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. రోడ్లు పైకి వందలాది వాహనాలు విచ్చల విడిగా వచ్చేశాయి. దీంతో షేక్ పెట్ - మెహదీ పట్నం వరకు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనాలను ఎక్కడికక్కడ పోలీసులు సీజ్ చేస్తున్నారు. రిలాక్సేషన్ తరువాత కూడా అనుమతి లేకుండా వాహనాలతో జనం రోడ్లు పైకి వచ్చారు. దీంతో పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కరోనా వైరస్ కట్టడికి విధించిన లాక్‌డౌన్ ఆంక్షలను పోలీసులు కఠినంగా అమలు చేస్తున్నారు. డీజీపీ మహేందర్ రెడ్డి హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. మొత్తం 330 తనిఖీ కేంద్రాల్లో పోలీసులు ఉదయం 10 గంటల తర్వాత తనిఖీలు చేపట్టారు. అనవసరంగా రోడ్లపైకి వస్తున్న వాహనాలను పోలీసులు సీజ్ చేసారు. ఆస్పత్రుల నుంచి దృవీకరణ పత్రాలు ఉన్న వారికే అనుమతి ఇస్తున్నారు. రాష్ట్రంలో లాక్‌డౌన్‌ను ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించిన విషయం తెలిసిందే. లాక్‌డౌన్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సైబరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. గురువారం నగరంలోని మియాపూర్ పరిధిలో లాక్‌డౌన్ అమలు తీరును సమీక్షించారు. జేపీనగర్,చందానగర్ తారానగర్ మార్కెట్లతోపాటు రాజీవ్ గృహకల్ప కాలనీల్లో పర్యటించి పోలీసులు లాక్‌డౌన్ అమలు చేస్తున్న తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే కరోనా కట్టడి సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని కోరారు. లాక్‌డౌన్ సమయంలో వాహనదారులు రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాక్ డౌన్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట పోలీస్ కమిషనర్ జోయల్ డెవిస్ హెచ్చరించారు. లాక్‌డౌన్ సందర్భంగా సిద్దిపేట పట్టణం మెదక్ రోడ్డు హై స్కూల్ గ్రౌండ్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ భౌతిక దూరం పాటించాలని, తప్పకుండా మాస్కులు ధరించాలని సూచించారు. లాక్ డౌన్ సమయములో అత్యవసరం అయితే తప్ప ఇంటి నుంఇడి బయటకు రావొద్దన్నారు. సరైన కారణం లేకుండా ఎవరైనా తమ వాహనాలపై బయట తిరుగుతూ పట్టుబడితే వారి వాహనాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. తమ పిల్లలు బయటకు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లి తండ్రులపై ఉందన్నారు. చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు సామాజిక దూరాన్ని మరిచి పోయి గుంపులుగా గుమి గూడి ఉంటున్నారు. దీని వల్ల తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ లాక్ డౌన్ నిబంధనలు పాటించి, క్రమశిక్షణతో ఉన్నప్పుడు మాత్రమే మనం మన ప్రాణాలను, మన కుటుంబాలను కాపాడుకోవడం సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ లాక్ డౌన్ నిబంధనలు, కొవిడ్ నిబంధనలు పాటించాలని కమిషనర్ సూచించారు.

వ్యాక్సినేషన్‌ను ఎందుకు ఆపారు

గాంధీకి వెళితే సమస్యలే కనిపించలేదా

కేవలం పబ్లిసిటీ కోసమే వెళ్లినట్లుగా ఉంది

కేసీఆర్‌పై ఘాటుగా విమర్శించిన బండి సంజయ్



హైదరాబాద్,మే20 : తెలంగాణలో వ్యాక్సినేషన్ ఎందుకు ఆపారని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఎందుకు వ్యాక్సిన్ ఆపేశారు? అని ప్రశ్నించారు. గాంధీ ఆస్పత్రికి వెళ్లి సీఎం కేసీఆర్ ఏం సాధించారని నిలదీశారు. కొవిడ్ టాస్క్‌ఫోర్స్ ఓ దొంగల ముఠా అంటూ బండి సంజయ్ మరోమారు మండిపడ్డారు. కేసీఆర్ గాంధీ ఆసుపత్రికి ఒక్కసారి వెళ్తే కేంద్ర సహాయమంత్రి కిషన్‌రెడ్డి ఏడు సార్లు వెళ్లి వచ్చారని తెలిపారు. వరంగల్ ఎంజీఎంకు ఈరోజే ఎందుకు వెళ్లడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ గాంధీ ఆస్పత్రికి వెళ్లిన విషయంపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ గాంధీకి వెళ్లింది ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోయినట్లుగా లేదు.. పబ్లిసిటి కోసమే వెళ్లినట్టు గా ఉందని విమర్శించారు. ఇన్ని రోజులు ఫాం హౌస్ లో పడుకుని బయటకు రాగానే ప్రజలంతా ఆశ్చర్యపోయారన్నారు.

ప్రతి పక్ష నేతలు ఆస్పత్రులకు వెళ్తే సమస్యలు కనిపిస్తాయి.. మరి కేసీఆర్ కు ఎందుకు కన్పించలేదని ప్రశ్నించారు. ఆస్పత్రి సిబ్బంది ప్రాణాలకు తెగించి కష్టపడుతున్నారు.. వాళ్ల బాధలు,కష్టాలు కేసీఆర్ కు కన్పించలేదా అని అన్నారు. ఆస్పత్రి సిబ్బందికి జీతాలు పెంచాలని.. మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గాంధీకి వెళ్లిన కేసీఆర్ పబ్లిసిటి పెంచుకున్నారు తప్ప..ఆయనతో ప్రజలకు జరిగింది ఏమీ లేదన్నారు. అంతేకాదు కేటీఆర్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఒక దొంగల ముఠా అని ఆగ్రహం వ్యక్తం చేశారు బండి. కేసార్ కుటుంబం దుబాయ్ ఎందుకు వెళ్తోందో.. డబ్బులు ఎక్కడ దాస్తున్నారో.. మీ జాతకాలన్నీ త్వరలోనే బయటపెడతామన్నారు. రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని లేదంటే..రైతాంగ సమస్యలపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

దేశంలో పీక్ దశకు చేరుకున్న కరోనా ఉధృతి

మరో వారం రోజులు ఇలాగే ఉంటుందని హెచ్చరికలు



న్యూఢిల్లీ,మే20 : దేశంలో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. కేసులు కాస్త తగ్గినా.. మరణాలు మాత్రం ఏ దేశంలోనూ నమోదుకానన్ని రికార్డవుతున్నాయి. ఇప్పటికే వైరస్ దెబ్బకు అల్లాడుతన్న ప్రజలకు శాస్త్రవేత్తలు.. మరో షాకింగ్ న్యూస్ చెప్పారు . కరోనా మరణాల సంఖ్య మరో వారం రోజులు ఇలానే కొనసాగతుందంటూ తేల్చిచెప్పారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో పీక్ దశ ముగిసింది. మరికొన్ని రాష్ట్రాల్లో పీక్ దశ రావాల్సి ఉందని వైద్య నిపుణులు హెచ్చరించారు. వారి లెక్కల ప్రకారం రానున్న రోజుల్లో తమిళనాడు, పంజాబ్, అసోం, హిమాచల్ ప్రదేశ్, పుదుచ్చేరిలో కరోనా పీక్ స్థాయికి చేరుకుంటుందని అంచనా. వచ్చే 6 నుంచి 8 నెలల్లో దేశంలో కరోనా థర్డ్ వేవ్ కల్లోలం సృష్టించే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. ఢిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్, కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్, గోవాలో ప్రస్తుతానికి కరోనా పీక్ దశ ముగిసినట్లేనని నిపుణులు భావిస్తున్నారు. తమిళనాడు, పుదుచ్చేరి, పంజాబ్, అసోం, హిమాచల్ ప్రదేశ్‌లో కరోనా పీక్ స్థాయికి చేరుకుంటుందని అంచనా వేశారు. తమిళనాడులో మే 29-31, పుదుచ్చేరిలో మే 19, 20 తేదీలు, అసోంలో మే 20, 21 తేదీల మధ్య కరోనా పీక్ చేరుకునే అవకాశం ఉంది. పంజాబ్‌లో మే 22, హిమాచల్ ప్రదేశ్‌లో మే 24 కరోనా తారాస్థాయికి చేరుకోనుంది. దేశ వ్యాప్తంగా మే చివరి నాటికి కరోనా కేసుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని కాన్పూర్ ఐఐటీ ప్రొఫెసర్ మనీందర్ అగ్రవాల్ చెప్పారు. మే చివరి నాటికి ప్రతిరోజు 1.5 లక్షల కేసులు నమోదవుతాయని,. జూన్‌లో ఆ సంఖ్య 20 వేలకు తగ్గుతుందన్నారు. జులైలో కరోనా రెండోవేవ్ ముగిసిపోతుంది. 6 నెలల తర్వాత మూడో వేవ్ వచ్చే అవకాశం ఉందని ఐఐటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణలో కరోనా తగ్గుముఖం

కొత్తగా 3,660 పాజిటివ్ కేసులు

23 మంది మృతి

టీఎస్ఎండీసీ జనరల్ మేనేజర్ దీప్తి మృతి

కరోనా చికిత్స తీసుకుంటూ మృత్యువాత



హైదరాబాద్,మే20 : తెలంగాణలో కరోనా తగ్గుముఖం పట్టింది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 3837 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీనితో రాష్ట్రంలో మొత్తంగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 5,40,603కి చేరింది. ఇందులో 46,946 యాక్టివ్ కేసులు ఉండగా.. 4,90,620 మంది కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. అటు గడిచిన 24 గంటల్లో 4976 మంది వైరస్ నుంచి కోలుకుని డిశ్చార్జ్ కాగా, 25 మంది మరణించారు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా మృతుల సంఖ్య 3037కి చేరింది. ఇక నిన్న ఒక్క రోజే 71,070 శాంపిల్స్ పరీక్షించగా.. మొత్తంగా టెస్టుల సంఖ్య 1,42,67,002కి చేరింది. జిల్లాల వారీగా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఆదిలాబాద్ 17, భద్రాద్రి కొత్తగూడెం 143, జీహెచ్ఎంసీ 594, జగిత్యాల 101, జనగాం 44, జయశంకర్ భూపాలపల్లి 53, గద్వాల్ 55, కామారెడ్డి 39, కరీంనగర్ 140, ఖమ్మం 227, ఆసిఫాబాద్ 26, మహబూబ్ నగర్ 120, మహబూబాబాద్ 67, మంచిర్యాల 101, మెదక్ 47, మేడ్చల్ 239, ములుగు 45, నాగర్ కర్నూల్ 139, నల్గొండ 175, నారాయణపేట 32, నిర్మల్ 20, నిజామాబాద్ 62, పెద్దపల్లి 90, రాజన్న సిరిసిల్ల 75, రంగారెడ్డి 265, సంగారెడ్డి 104, సిద్ధిపేట 126, సూర్యాపేట 121, వికారాబాద్ 126, వనపర్తి 88, వరంగల్ రూరల్ 123, వరంగల్ అర్బన్ 139, యాదాద్రి భోనగిరిలో 94 కేసులు నమోదయ్యాయి.

కరోనా వైరస్ బారిన పడి టీఎస్ఎండీసీ జనరల్ మేనేజర్ దీప్తి మృతి చెందారు. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2007లో గ్రూప్ 1 ద్వారా ఆడిట్ అధికారిగా ఎంపికై, ప్రస్తుతం డిప్యూటీ డైరెక్టర్ హోదాలో టీఎస్ఎండీసీ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ 1992లో ఐఎస్ఐ ముఖ్యుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన జీ కృష్ణ ప్రసాద్ కుమార్తె దీప్తి. దీప్తి మృతి పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆడిట్ కార్యాలయాల్లో ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు . ఆమె మృతి పట్ల ఆడిట్ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వర రావు, జాయింట్ డైరెక్టర్స్ ద్రాక్షాయిణి, ఇందిరా , ఆడిట్ ఉద్యోగ సంఘం నాయకులు సంతాపం తెలిపారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

అంబులెన్స్ సేవలను ప్రారంభించిన హరీష్ రావు

సిద్దిపేట,మే20 : సిద్దిపేట లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మంత్రి హరీశ్ రావు అన్నారు. లయన్స్ క్లబ్ సిద్దిపేట, దోమ రోహన్ ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన నూతన అంబులెన్స్‌ను మంత్రి చేతుల మీదుగా సిద్దిపేట ప్రభుత్వ వైద్య కళాశాల దవాఖానకు అందజేశారు. అంబులెన్స్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను మంత్రి మెడికల్ కళాశాల డైరెక్టర్ తమిళ్ అరసికి అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు.. మాట్లాడుతూ..సిద్దిపేట లయన్స్ క్లబ్ సేవలు అభినందనియమని, పేదల ఆరోగ్యం, సేవా కార్యక్రమాల్లో సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, కంటి చికిత్సలు, విద్యార్థులకు నోట్ బుక్స్ పంచడం పట్ల క్లబ్ అధ్యక్షుడు వినోద్ కుమార్ మోదని, క్లబ్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజ నర్సు, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, క్లబ్ అధ్యక్షుడు వినోద్ మోదని, ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీనివాస్, కొండల్, రఘు, సిద్దులు పాల్గొన్నారు.



కొత్తవారికోసమే శైలజను పక్కన పెట్టాం: సీతారం ఏచూరి

తిరువనంతపురం,మే20 :: పినరయ్ విజయన్ నూతన కేబినెట్‌లో కేకే శైలజకు చోటు దక్కకపోవడంపై సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ వివరణ ఇచ్చారు. కేవలం కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే పాతవారిని పక్కన పెట్టామని అన్నారు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా కేబినెట్‌లోకి కొత్త వారికి అవకాశం ఇచ్చామని ఆయన తెలిపారు. కేరళ ముఖ్యమంత్రిగా పినరయ్ విజయన్ రెండోసారి ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ హాజరయ్యారు. ఎవరికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలి, ఎమ్మెల్యేగా విజయం సాధించిన వారిలో ఎవరికి మంత్రిగా అవకాశం కల్పించాలన్న విషయం పూర్తిగా ఆయా రాష్ట్రాల రాష్ట్ర కమిటీ చేతుల్లో ఉంటుందని, ఈ నిబంధన అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుందని ఏచూరీ వివరించారు.

ఎనిమిది రాష్ట్రాల్లో లక్షకుపైగా యాక్టివ్ కేసులు

కేంద్రం విడుదల చేసిన జాబితాలో ఆంధ్రప్రదేశ్

న్యూఢిల్లీ,మే20 : దేశంలో కరోనా వైరస్ విలయతాండవం చేస్తోంది. కరోనా కట్టడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ రోజురోజుకూ కోవిడ్ కేసులు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ఎనిమిది రాష్ట్రాల్లో ఇప్పుడు లక్షకు పైగా యాక్టివ్ కరోనా వైరస్ కేసులు ఉన్నాయని కేంద్రం పేర్కొంది. కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువ కేసులు ఉన్నాయని కేంద్రం తెలిపింది. కర్ణాటక రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో 5,58,911 కేసులు ఉండగా, మహారాష్ట్ర (4,04,229) కేసులు ఉన్నాయి. భారతదేశంలో ప్రస్తుతం 31,29,878 కరోనా వైరస్ యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్రం తెలిపింది.

నష్టాలతో ముగిసిన మార్కెట్లు

ముంబై,మే20 : ఊగిసలాట ధోరణిలో ట్రేడింగ్‌ను ప్రారంభించిన దేశీయ స్టాక్ మార్కెట్లు చివరకు నష్టాల్లో ముగిశాయి. 49,971 వద్ద రోజును ప్రారంభించిన సెన్సెక్స్ 337 పాయింట్లు కోల్పోయి 49,564 వద్ద ముగిసింది. ఇక, 15,042 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టిన నిఫ్టీ చివరకు 124 పాయింట్లు కోల్పోయి 14,906 వద్ద స్థిరపడింది. ఎమ్ అండ్ ఎమ్, సిఎ÷-లా, బీపీసీఎల్, ఇండస్ ఇండ్ బ్యాంక్ లాభాలను అర్జించాయి.
టాటా స్టీల్, హిందాల్కో, కోల్ ఇండియా, బ్రిటానియా నష్టాలను చవిచూస్తున్నాయి. అమెరికా మార్కెట్ల నష్టాలు దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపాయి.

గోదారిలోకి దూకి తల్లీకూతుళ్ల ఆత్మహత్య

కాకినాడ,మే20 : తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో విషాదం నెలకొంది. గుర్తుతెలియని తల్లి, కుమార్తె గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతుల వివరాల కోసం ప్రయత్నిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

లాయర్ దంపతుల హత్యపై ఛార్జిషీటు దాఖలు

పెద్దపల్లి,మే20 : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు నాగమణి దంపతుల హత్య కేసులో నిందితుల వివరాలు, కేసు దర్యాప్తు తో కూడిన ఛార్జీషీటును పోలీసులు మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం సమర్పించారు. ఛార్జిషీట్లో పేర్కొన్న దర్యాప్తునకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇదే కేసులో ప్రధాన నిందితులుగా అరెస్టైన కుంట శ్రీనివాస్, శ్రీమంతుల చిరంజీవి, అక్క పాక కుమార్ లు బెయిల్ కోసం దాఖలు చేసుకున్న పిటిషన్లను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరావు తిరస్కరించారు.

కెజిబివి కళాశాలకు శంకుస్థాపన

కుమ్రంభీం అసీఫాబాద్,మే20 : జిల్లాలోని సిర్పూర్ టీ మండలకేంద్రంలో గల కేజీబీవీ పాఠశాల ఆవరణలో రూ. 2 కోట్ల 5 లక్షలతో నూతనంగా నిర్మించనున్న కేజీబీవీ కళాశాలకు సిర్పూర్ టీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిర్పూర్ ని ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ కొవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. సిర్పూర్ టీ కేజీబీవీ పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ చేశామన్నారు. దీనితో మండలంలోని విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చునార్కర్ సువర్ణ, ఉప సర్పంచ్ తోట మహేశ్, ఎంపీటీసీ సుహైల్ అహ్మద్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ నీరటి సత్యనారాయణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొమ్మన శ్రీనివాస్, ఇఫ్ఫాత్, మొయిజ్, ఆశిక్, డీఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాల ద్వారా లాక్‌డౌన్ పరిశీలన

వికారాబాద్,మే20 : జిల్లాలో పరిగిలో లాక్‌డౌన్‌ను పోలీసులు కఠినతరం చేశారు. రిలాక్సేషన్ తరువాత రోడ్లుపైకి వచ్చే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. వాహనాల కదలికలను డ్రోన్ కెమెరాలు ద్వారా పర్యవేక్షిస్తున్నారు. మైత్రి వెంచర్‌లో వాలీబాల్ ఆడుతూ కొందరు యువకులు డ్రోన్ కెమెరాకు చిక్కారు. డ్రోన్‌ను చూడగానే యువకులు పరుగులు తీశారు. డ్రోన్ కెమెరాలో రికార్డు అయినా దృశ్యాల ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘించిన వంద మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

పేద ప్రజలకు ఆహారం పంపిణీ చేసిన కార్పొరేటర్ : స్వర్ణరాజ్ శివమణి

మేడ్చల్ జిల్లా మే 20(శుభ తెలంగాణ): ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మరియు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ల ఆదేశాల మేరకు గురువారం కాప్రా డివిజన్ లో





పేదలకు,వృద్ధులకు, రోజువారి కూలీలకు అన్నదానం చేసిన కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిబంధలను పాటిస్తూ పేద ప్రజలకు అన్నదానం చేయడం జరిగింది. అలాగే లాక్ డౌన్ ఉన్నన్ని రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, వార్డ్ కమిటీ సభ్యులు కొప్పుల కుమార్, గౌస్, అరవింద్, బబ్లు, అమిత్, జస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
మేడ్చల్
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

సంపాదకీయం

ప్రజలు నిర్లక్ష్యం వీడితేనే
కంట్రోల్ సాధ్యం

ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ మహమ్మారి సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. ఇప్పుడు అన్ని దేశాలను మించి భారతదేశం మూల్యం చెల్లించుకుంటోంది. రోజూ వందలాదిమంది మృత్యువాత పడుతున్నా కఠిన లాక్‌డౌన్ ఆంక్షలు విధించడం ద్వారా కట్టుదిట్టం చేయడంలో మోడీ ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తోంది. దీనికితోడు ప్రజలు కూడా ఉపాధి, ఉద్యోగాల పేరుతో విచ్చలవిడిగా బయట తిరగడంతో కరోనా కట్టడి చర్యలు విఫలం అవుతున్నాయి. ప్రజల నిర్లక్ష్యం మొత్తం సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. తమకు కరోనా ఉన్నదన్న విషయం తెలుసుకునే లోపే వారు వందలాది మందికి దానిని అంటిస్తున్నారు. ప్రజలు తమకుతాము లాక్‌డౌన్ విధించుకుని స్వీయ రక్షణ పాటించనంత వరకు కంట్రోల్ చేయలేమని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు కఠినంగా ఇళ్లకే పరిమితం కావాల్సి ఉన్నా కావడం లేదు.ఉపాధి కోసం బయటకు రావడంతో కేసులు పెరుగుతున్నాయి. దీంతో కరోనా విజృంభణ తీవ్రంగా ఉంది. తుఫాన్ లేదా, సునామీ,భూకంపాల వల్ల కలిగే నష్టాలు కొంతమేరకే ఉంటుంది. కొంతకాలం వరకే దాని నష్టప్రభావం ఉంటుంది. కానీ కరోనా ప్రభావం లెక్కించడానికి వీలులేనంతగా ఉంటోంది. కుటుంబాలు అనాథలు అవుతున్నాయి. సెకండ్‌వేవ్ ప్రభావం నుంచి ఇప్పుడు థర్డ్ వేవ్ ప్రభావం ఉంటుదని హెచ్చరికలు



వస్తున్నాయి. దీనిప్రభావం ఇప్పట్లో పోతుందన్న నమ్మకం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఇదే హెచ్చరిస్తోంది. ఈ దశలో ఆర్థికంగా నిలదొక్కుకోవడం ఒక ఎత్తయితే ప్రజలు ఎవరికి వారు తమ ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో ఉండాలి. లాక్‌డౌన్ అనుభవాలతో ప్రజలు వ్యక్తిగత భద్రతను పాటించాలి. లేకుంటే మనతో పాటు సమాజానికి కూడా తీరని నష్టం కలుగుతుందని గుర్తించాలి. అప్పుడు ఇంతకు మించిన విలయం చూడాల్సి వస్తుంది. లాక్డౌన్ ఆంక్షలు ఎత్తేసిన సమయంలో ప్రజలు గుంపులుగుంపులుగా బయటకు వస్తున్న తీరు ఆందోళన కలిగి స్తోంది. అలాగే వాహనాలన్నీ రోడ్లపైకి వచ్చాయి. పోలీసులు వీరిని అదుపు చేయడానికి నానా తంటాలు పడుతున్నా ప్రజల్లో మాత్రం కించిత్ బాధకూడా కలడం లేదు. ప్రజల బాధ్యతారాహిత్యానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. లాక్‌డౌన్ విధింపు కారణంగా నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాలన్నీ ఆంక్షలు ఎత్తేసే సమయంలో మళ్లీ కిక్కిరిసి పోయాయి. వాహనాలు బయటకు రావడంతో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కరోనా వ్యాక్సిన్ వచ్చినా దానిని ప్రజలకు అందించే కార్యాచరణ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా చూడాలి. భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరిస్తేనే దీని వ్యాప్తిని అరికట్టగలమని పదేపదే హెచ్చరిస్తున్నా ప్రజల్లో మార్పు కానరావం లేదు. ఇలా చేస్తూ పోతే మనకు భద్రత లేదని గుర్తించాలి. గతంలో లాగా ఇష్టం వచ్చినట్లుగా రోడ్డెక్కితే కరోనా కబళించక మానదని ఆస్పత్రులకు వెళ్లి చూస్తే తెలుస్తుంది. ఇంకా దాని తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. మరోవైపు భారత్ లాంటి దేశాల్లో విచ్చల విడితనం వల్ల రానున్న రోజుల్లో పరిస్థితి తీవ్రంగా ఉండవచ్చని కూడా అంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కూలీలి చేసుకునే పేదలు, దిగువ, మధ్య తరగతి ప్రజలు ఎంతో మంది మరణిస్తున్నారు. భారత్‌లో ఆయా రాష్ట్రాల్లో కొనసాగుతోన్న లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన వలస కార్మికులను ఆదుకునే ప ÷-రయత్నాలు చేయడం లేదు. పదికిలోల బియ్యం ప్రకటించి ప్రభుత్వాలు చేతులు దుపులుకున్నాయి. కరోనా వేవ్ ఇలాగే కొనసాగితే ఇంకా ఎంతమంది మృత్యువాత పడే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రజలంతా ఇంట్లో ఉండాలని, క్రమం తప్పకుండా మంచినీళ్లు తగడంతోపాటు శరీరాన్ని చల్లగా ఉంచేందుకు నిమ్మరసం, లస్సీ, మజ్జిగ, మామిడి పళ్ల రసం తీసుకోవాలంటూ ఆరోగ్య సంస్థ అనేక సూచనలు చేసింది. పేదలకు మజ్జిగ, మామిడి పళ్ల గురించి ఆలోచించే ఆస్కారమే లేదు. ఈ దశలో వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తూనే ఉండాలి. ఇకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజలు కరోనా బారిన పడకుండా ఇప్పటివరకు తీసుకున్న చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలి. వైద్యాన్ని ఉచితంగా ఇచ్చి ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. దేశ ఐటీ రంగానికి కీలకంగా మారిన చెన్నైలో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్ మహానగంలో వైరస్ వ్యాప్తి తీవ్రంగా ఉంది. ప్రస్తుతం నమోదవుతున్న కేసులన్నీ జీహెచ్‌ఎంసీ పరిధిలోనే నమోదవుతున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, కర్నూలు, కృష్ణా జిల్లాల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లోనే ఎక్కువగా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. కేసుల తీవ్ర ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మరింత కఠినంగా ఆంక్షలు విధించి అమలు చేయకపోతే కరోనా వ్యాప్తి తీవ్రం అవుతుందనడంలో సందేహం లేదు. ఈ ప్రాంత ప్రజలు తమకుతాముగా కఠిన ఆంక్షలను అమలు చేసుకుని ముందుకు సాగకపోతే మరింత ప్రమాదంలో పడతామని గుర్తించాలి. దేశ జనాభాలో ఇప్పటివరకు వైరస్ బారిన పడినవారి శాతం 1.8 మాత్రమేనని.. ఇంకా 98 శాతంపైగా ప్రజలకు కరోనా ముప్పు పొంచే ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. అయితే, కొవిడ్ 2 శాతం మందికి వ్యాపించే లోగానే కట్టడి చేయగలమని తెలిపింది. 199 జిల్లాల్లో మూడు వారాలుగా కేసులు తగ్గుతున్నట్లు వివరించింది. 22 రాష్ట్రాల్లో పాజిటివ్ రేటు 15గా ఉండటం ఆందోళనకరమేనని లవ్ అగర్వాల్ అన్నారు. తమిళనాడులో అత్యధికంగా 24గా ఉందన్నారు.

సెకండ్‌వేవ్ ప్రమాదం ఎక్కువే అంటున్న నిపుణులు
థర్డ్‌వేవ్‌తో చిన్నారులకు ముప్పు తప్పదని హెచ్చరిక
కంటికి కూడా ప్రమాదమే అంటున్న వైద్యులు



న్యూఢిల్లీ,మే 20 : కరోనా ఫస్ట్ వేవ్‌తో పోల్చితే సెకండ్ వేవ్ చాలా ప్రమాదకరమైనది. నిపుణులు చెప్పిన దాని కన్నా అధిక రెట్లు కరోనా వేగంగా వ్యాపించింది. కోవిడ్19 మరణాలు సైతం అధికంగా సంభవించాయి. ప్రస్తుతం కరోనా తీవ్రతను ఎదుర్కొంటున్న దేశాలలో కరోనా కేసులలో, మరణాలలో భారత్ రెండో స్థానంలో ఉంది. కరోనా వ్యాక్సినేషన్ వేగవంతం చేయడం తప్ప మహమ్మారిని అరికట్టేం దుకు మరో ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. కరోనా థర్డ్ వేవ్ గురించి అప్పుడే ఆందోళన మొదలైంది. కరోనా తొలి, రెండో వేవ్‌లో టీనేజ్ దాటిన వారు, వయోజనులపై కోవిడ్19 ప్రభావం చూపింది. అయితే మరికొన్ని నెలల్లో సంభవించనున్న కరోనా థర్డ్ వేవ్ 14 ఏళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జ్వరం, తలనొప్పి, జలుబు, దగ్గు లాంటి లక్షణాలుంటాయని చెబుతున్నారు. హార్వడ్ హెల్త్ ప్రకారం.. కొన్ని రోజులపాటు జ్వరం, దద్దుర్లు, కళ్లల్లో రక్తం తగ్గడం, కడుపునొప్పి, ఆకలి లేకపోవడం, వాంతులు, డయేరియా, పగిలిన పెదవులు, పెదవులు ఎర్రబారటం, మెడ నొప్పి, కాళ్లు చేతులు వాపు, చికాకు, అతినిద్ర, అలసట లాంటి లక్షణాలు కనిపిస్తాయి.పెద్దవారి మాదిరిగా చిన్నారులకు కరోనా వ్యాక్సిన్ లేని కారణంగా తల్లిదండ్రులు, సంరక్షకులు చిన్నారుల పట్ల జాగ్రత్తగా వ్యహరించాలి. కనుక పైన తెలిపిన కరోనా లక్షణాలు మీరు గుర్తిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. మరోవైపు చిన్నారులకు పోషకాహారం అందిస్తూ రోగనిరోధక శక్తి పెంచడానికి యత్నించాలి. కొన్ని అనారోగ్య లక్షణాలు చిన్నారులు నిమోనియా బారిన పడేందుకు దారితీస్తాయి. పెద్దవారిలో అయితే సమస్య సులభంగా గుర్తిస్తాం, కానీ చిన్నారులు సమస్య ఏంటన్నది చెప్పకుండా బాధపడతారు, ఏడుస్తుంటారు. కనుక కరోనా థర్డ్ వేవ్ ప్రారంభానికి ముందు నుంచే తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రపంచాన్ని వణికిస్తోన్న కరోనా వైరస్ మహమ్మారి అనేక మార్గాల్లో వేగంగా వ్యాపిస్తోంది. ఒకరినుంచి మరొకరికి నోటితుంపర్ల ద్వారా వ్యాపించే కరోనా ఇప్పుడు గాల్లోనూ వేగంగా వ్యాపిస్తోందని తెలింది. అలాగే కంటి ద్వారా కూడా కరోనా సోకుతుందని అనేక అధ్యయనాల్లో తేలింది. కరోనావైరస్ కంటిద్వారా వ్యాపించడం ద్వారా కళ్లకు అత్యంత ప్రమాదకరమని కొత్త అధ్యయనంలో తేలింది. కరోనాతో కంటికి ముప్పు మాత్రమే కాదు.. కంటిలోని కణాలను తీవ్రంగా నాశనం చేస్తుందని అంటున్నారు పరిశోధకులు. కరోనావైరస్ కంటి నుంచి శరీరంలోకి సులభంగా ప్రవేశించగలదని చెబుతున్నారు. వైరస్ కంటిలోని కణాలను నాశనం చేస్తుందని గుర్తించారు. అమెరికాకు చెందిన మౌంట్ సైనాయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ కొత్త అధ్యయనాన్ని నిర్వహించారు. కంటిలోని స్రావాలను ఆధారంగా చేసుకుని వైరస్ శరీరంలోకి ప్రయాణి స్తుందని గుర్తించారు. కంటి ద్వారా వ్యాపించి కంటిలోని పై కణాలను నాశనం చేస్తుందని పరిశోధనలో వెల్లడైంది. కంటిలోని కణాల నాశనం చేయడమే కాకుండా వైరస్ శరీరంలోకి చేరుతుందని పరిశోధకులు కనుగొన్నారు. కంటిలోని ముందు భాగమైన లింబస్ వైరస్‌కు ఎక్కువగా ప్రభావితం అవుతుందని గుర్తించారు. అయితే కంటిలోని కార్నియాకు తక్కువ ముప్పు ఉంటుందని పేర్కొన్నారు. ముఖంలోని ప్రతి భాగం వైరస్‌ను శరీరంలోకి పంపేందుకు వాహకంగా మారుతుందన్నారు. తరచూ చేతులు శుభ్రపరచుకోవాలని, ముఖం భాగాన్ని తాకకుండా ఉండాలని సూచించారు. ఫేస్ షీల్డ్‌ల వాడకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు.

సీఎం పీఠంపై వరుసగా రెండోసారి విజయన్
అత్యంత నిరాడంబరంగా ప్రమాణస్వీకారం

తిరువనంతపురం,మే20 : కేరళ ముఖ్యమంత్రిగా సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ వరుసగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. కొవిడ్ ప్రొటోకాల్‌ను అనుసరించి అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో విజయన్ చేత గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్ ప్రమాణం చేయించారు. 76 ఏళ్ల విజయన్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో



ఎల్డీఎఫ్‌ను ఆయన వరుసగా రెండోసారి విజయతీరాలకు చేర్చి చరిత్ర సృష్టించారు. కేరళ ముఖ్యమంత్రిగా విజయన్ బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. కొవిడ్–19 వ్యాప్తి నేపథ్యంలో ప్రతిపక్ష కాంగ్రెస్– యూడీఎఫ్ నేతలు సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి దూరంగా ఉన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి కొద్దిమంది మాత్రమే హాజరు కావాలంటూ నిన్న కేరళ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇకపోతే కేకే శైలజ స్థానంలో వీణ జార్జ్ కేరళ ఆరోగ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. జర్నలిస్ట్ స్థాయి నుంచి రాజకీయ నాయకురాలిగా ఎదిగారు. వీణ జార్జ్ కేరళ ఆరోగ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ పదవి గతంలో కెకె శైలజా నిర్వహించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అటవీ మంత్రిత్వ శాఖ అప్పగించిన ఎకె ససీంద్రన్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.
కాగా విజయన్‌తో పాటు 21 మంది మంత్రులుగా ప్రమాణ–స్వీకారం చేశారు. ఇక పినరయి విజయన్ అల్లుడు మహ్మద్ రియాస్‌కు పబ్లిక్ అండ్ టూరింజ్ శాఖను అప్పగించారు.ఇక కేబినెట్‌లో చేరిన వారంతా అందరూ కొత్తవారే. ఈ సందర్భంగా సీఎం విజయన్‌తో పాటు మంత్రులకు గవర్నర్, ఇతర ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. మే2న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలోని మొత్తం 140 సీట్లకు గాను, 99 సీట్లను ఎల్డీఎఫ్ కైవసం చేసుకుంది. ప్రతిపక్ష యూడీఎఫ్ 41 స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ రెండోసారి గెలవదనే సంప్రదాయాన్ని చెరిపేసిన విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ 40 ఏళ్ల చరిత్రను తిరగరాసి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది.

లాక్‌డౌన్ నిబంధనలు పాటించాలి
అనవసరంగా రోడ్లపైకి రావద్దు
ప్రజలను కోరిన మంత్రి హరీష్ రావు

మెదక్,మే20 : కరోనా కట్టడి చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు లాక్‌డౌన్‌ను పొడగించిందని, జిల్లాలో లాక్‌డౌన్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి, పోలీసులకు సహకరించవలసినదిగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళవద్దని, లేకపోతె మార్కెట్‌లో రద్దీ పెరిగి కరోనా వ్యాప్తి చెందే అవకాశముంటుందని అన్నారు. మిమ్మల్ని మీరు కాపాడుకోవడంతో పాటు సమాజాన్ని కాపాడిన వారవుతారని , ప్రభుత్వానికి సహకరించిన వారవుతారని, కాబట్టి ఇది ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు నాలుగు గంటల పాటు లాక్‌డౌన్ సడలింపు ఉండగా చాల మంది ప్రజలు ఉదయం 8 గంటల తరువాత ఒక్కసారిగా నిత్యావసర సరుకులు, కూరగాయలకై బయటికి వస్తున్నారు. దీంతో జన సమూహం పెరుగుతున్నదని, కాబట్టి ఉదయం 6 గంటలకే సరుకులకై బయటికి వెళ్లాలని అన్నారు. ఇంటి నుండి ఒక్కరే వెళ్లాలని, వారం రోజులకు సరిపడా సరుకులు ఒకే సారి తెచ్చుకోవాలని సూచించారు. అలాగే బయటికి వెళ్ళినప్పుడు తప్పనిసరిగా మాస్కు ధరించాలని, భౌతికదూరం పాటించాలని, తరచూ చేతులను శుభ్రపరచుకోవాలని మంత్రి సూచించారు.అదేవిధంగా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో రెండు ఆటోలు పెట్టి పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఒక కుటుంబం నుండి ఒక్కరు మార్కెట్ కు వస్తే తిరిగి ఇదు రోజుల తరువాతే నిత్యావసర సరుకులకై మళ్ళీ బయటకు రావాలని, కరోనా వ్యాప్తిని అరికట్టుటకు సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తూ వార్డు వారిగా ప్రచారం చేయాలని మునిసిపల్ చైర్మన్ లకు సూచించారు. అదేవిధంగా ఎట్టి పరిస్థితులలో 10 దాటినా తరువాత బయట తిరిగితే ÷న్ వేస్తామని ప్రజలలో అవగాహన కల్పించాలని డీఎస్పీ కృష్ణ మూర్తికి సూచించారు. సైకిల్ మోటార్‌పై ఒక్కరే వెళ్లాలని, ఆటోలో ముగ్గురు మించి ప్రయాణించరాదని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా జిల్లాలో ఇప్పటి వరకు మాస్క్ లేకుండా బయట తిరిగిన సుమారు నాలుగు వేల మంది నుండి 35 లక్షల రూపాయల ఫైన్ వసూలు చేశామని డీఎస్పీ తెలిపారు.

వైద్యరంగం బలోపేతానికి సిఎం కెసిఆర్ కృషి
మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్ అర్బన్,మే20 : వైద్యరంగం బలోపేతానికి సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్యం భేష్‌గా ఉందని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు, హైదరాబాద్‌లోని టిమ్స్ హాస్పిటల్ కోసంప్రీ నిధి ద్వారా రూ. 50 లక్షల విలువ చేసే ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్‌ను కొనుగోలు చేసి స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌లో కలెక్టర్లకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో కరోనా చికిత్స కోసం అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. ముఖ్యమంత్రి చొరవతో ఎంజీఎం ఆస్పత్రి స్టాఫ్‌కు అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎంజీఎం రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పీపీఈ కిట్ ధరించకుండా సీఎం కేసీఆర్ సాహసోపేతంగా గాంధీలోని కొవిడ్ వార్డుల్లో పర్యటించి, రోగులకు ధైర్యాన్ని కల్పించారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి గుజరాత్ తప్ప.. ఇతర రాష్ట్రాలు కనిపించడం లేదన్నారు. కేంద్రం సహకరించకున్నా.. వ్యాక్సిన్ కొరతను తీర్చేందుకు గ్లోబల్ టెండర్లను ఆహ్వానించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకునేలా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరోనా చికిత్స కోసం మందులు, ఆక్సిజన్ సరఫరాలకు ఇబ్బందులు లేవన్నారు. ఎంజీఎం ఆస్పత్రికి మరో 275 ఆక్సిజన్ ఎ÷–లో మీటర్లు సమకూర్చామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు.

వ్యాక్సిన్ వృధాను అరికట్టాలి

న్యూఢిల్లీ,మే20 : కోవిడ్–19 వ్యాక్సిన్ అత్యంత విలువైనదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఒక డోసు వ్యాక్సిన్ వృథా అయితే ఒక ప్రాణానికి రక్షణ కవచాన్ని ఇవ్వలేకపోయినట్లేనని తెలిపారు. వ్యాక్సిన్ వృథాను అత్యంత కనిష్ట స్థాయికి తగ్గించాలని అధికారులను కోరారు. గురువారం జరిగిన వర్చువల్ సమావేశంలో ఆయన 10 రాష్ట్రాల్లోని జిల్లాల అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. కోవిడ్–19 వ్యాక్సిన్ వృథాను చాలా చాలా తక్కువకు పరిమితం చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాక్సిన్ వృథా అవుతోందని, కనీసం ఒక డోసు వ్యాక్సిన్‌ను వృథా చేయడమంటే, ఓ జీవితానికి రక్షణ కవచాన్ని ఇవ్వలేకపోతున్నట్లు పరిగణించాలని చెప్పారు. వ్యాక్సిన్ వృథాను ఆపడం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రస్తుత పరీక్షా సమయంలో నూతన వ్యూహాలను రచించి, అమలు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. కొత్త పరిష్కారాలను కనుగొనవలసి ఉందని చెప్పారు. మనమంతా ఓ దేశంగా కలిసికట్టుగా పని చేయాలని, స్థానికంగా సంపాదించిన అనుభవాలతో పని చేయాలని చెప్పారు.

ఒక్కరోజులో ముగించిన చరిత్ర లేదు
బడ్జెట్ సమావేశాల తీరు అవమానకరం: బుచ్చయ్య

రాజమండ్రి,మే 20 : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఒక్కరోజులో ముగించడం దేశంలో ఎప్పుడూ ఎక్కడా లేదని, ఏపిలోనే ఇలాంటి పరిస్థితిని చూస్తున్నామని మాజీమంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బడ్జెట్‌పై చర్చించి, సమస్యలను విశ్లేషించాలన్న ఆలోచన చేయలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీసం 15 రోజులు కూడా అసెంబ్లీ సమావేశాలు నడపలేదని.. అసెంబ్లీ సమావేశాలు కేవలం ప్రతిపక్షాలను తిట్టడానికి మాత్రమే ఉపయోగిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కరోనా సెకెండ్ వేవ్‌పై ప్రభుత్వం సకాలంలో స్పందించలేదని విమర్శించారు. కేవలం ప్రభుత్వంపై విమర్శలు రాకుండా ఉండేందుకే మమ అనిపించారని అర్థం అవుతోందని అన్నారు. అసెంబ్లీ పెడితే టిడిపి నుంచి గట్టి విమర్శలు వస్తాయన్న భయం కూడా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా పోలీస్ వ్యవస్థ అప్రతిష్ట పాలు అవుతుందన్నారు. చట్ట సభలను చెత్త సభలుగా మార్చారన్నారు. నయా హిట్లర్ జగన్ ప్రజలపై రాజద్రోహం కేసులు పెడుతున్నారని అన్నారు. నియంతలు కాలగర్భంలో కలిసిపోతారని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ కూడా సభ్యులపై అరుస్తున్నారన్నారు. మాక్ అసెంబ్లీ ద్వారా ప్రజా సమస్యలపై చర్చిస్తామని గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి అవగాహన లేదన్నారు. రెండు లక్షల యాక్టివ్ కేసులుంటే ఎన్ని బెడ్లు ఏర్పాటు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్దినెన్సుతో బ్జడెట్ నడపటం ఏంటని ప్రశ్నించారు. సమావేశాల్లో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవటం వల్ల బడ్జెట్



సమావేశాలు బహిష్కరించామని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా చట్టసభలు ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చ జరగటం లేదని మండిపడ్డారుధాన్యం ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. ఇసుక విధానం సరిగ్గా లేక భవన కార్మికులు రోడ్డున పడ్డారని, రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడానికి మైక్ ఇవ్వటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం రెండేళ్లలో రెండు లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్ కేసుల నుంచి బయటపడటానికి రాష్ట్ర సంపదను గుజరాత్‌కు దోచిపెడుతున్నారని ఆయన ఆరోపించారు. బలహీన, దళిత వర్గాల వారికి బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇవ్వటం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. వెంటిలేటర్లు, బెడ్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. బ్జడెట్ సమావేశాలు ఒక్క రోజు ఐదు గంటల సేపు మాత్రమే ఉంటుందని...ఈ ఐదు గంటల సమయంలో మాట్లాడానికి అవకాశం ఇవ్వరని, అందుకే బ్జడెట్ సమావేశాలకు హాజరుకాలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సలహాదారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ధాన్యంనకు సంబంధించిన రైతులకు డబ్బులు ఇవ్వలేదన్నారు. అందరికీ మాస్కులు ఎప్పుడు పంపిణీ చేస్తారని నిలదీశారు.

బార్జ్ 'పి305'పై ఘటనపై విచారణ జరిపించాలి
కేంద్రమంత్రి ప్రధాన్ రాజీనామా చేయాలి: శివసేన

ముంబై,మే20 : తౌక్తే తుపాను నేపథ్యంలో అరేబియా సముద్రంలో ముంబై తీరంలో మునిగి విషాదం నింపిన బార్జ్ 'పి305'పై ఘటనపై విచారణ జరిపించాలని శివసేన కోరింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఓఎన్‌జీసీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఈ నౌక మునిగిన ఘటనలో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 38 మంది ఆచూకీ గల్లంతైంది. అరేబియా సముద్రంలో ఉన్న ఓఎన్‌జీసీ రిగ్గుల వద్ద పనిచేస్తున్న కార్మికులకు బార్జ్ నౌకలు ఆశ్రయ కేంద్రాలుగా ఉంటాయి. తౌక్తే తుఫాన్ దాటికి 'పి305' సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో లైఫ్ జాకెట్లు వేసుకున్న వారు మాత్రం సముద్రంలోకి దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. ఓఎన్‌జీసీ బార్జ్‌పై పనిచేస్తున్న కార్మికుల మృతి పూర్తిగా మానవతప్పిదమేనని శివసేన ఆరోపించింది. కారకులైన వారిని తీవ్రంగా శిక్షించాల్సిందేనని శివసేన పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని శివసేన ఎంపీ, అధికార ప్రతినిధి అర్వింద్ సావంత్ కోరారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఓఎన్‌జీసీ చైర్మన్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. 'తౌక్తే తుపాను ఒక్కసారిగా రాలేదు. అందరికీ ముందుస్తు హెచ్చరికలు అందాయి. అలాంటప్పుడు ఆ సమయంలో బార్జ్‌ను సముద్రంలో ఎలా నిలిపి ఉంచుతారు' అని సావంత్ ప్రశ్నించారు. కొందరు అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగా అమాయకులు మరణించారని సావంత్ ఆవేదన వ్యక్తం చేశారు. చమురు పరిశ్రమలో ఇది అతిపెద్ద విషాదమన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సాయం అందించడంతోపాటు ఉద్యోగాలు కూడా కల్పించాలన్నారు.

కరోనా నెగెటివ్ పరీక్షల కోసం ఆత్రుతగా చూపు

విజయవాడ,మే 20 : కరోనా మొదటి దశలో వారం నుంచి 10 రోజుల వ్యవధిలోనే హోం ఐసోలేషన్‌లో ఉండి చికిత్స చేయించుకున్న వారికి నెగెటివ్ ఫలితం వచ్చేది. దాంతో వారు మానసిక ఆందోళన నుంచి తేరుకుని సాధారణ జీవనానికి వచ్చేవారు. అయితే సెకండ్ వేవ్ మ్యూటేషన్ తీవ్రంగా ఉంటోన్నది. ముఖ్యంగా జ్వరం 100 నుంచి 102 డిగ్రీల మధ్యన 10 రోజుల వరకు ఉంటున్నది. అలానే రుచిని కోల్పోవడం, వాసన తెలియకపోవడం, దగ్గు రెండు, మూడు వారాలకు పైనే ఉంటున్నాయి. ఇక షుగర్ వ్యాధిగ్రస్తులకు అయితే యూరిన్ ఇన్‌ఫెక్షన్ వస్తున్నది. కొందరికి విరేచనాలు అవుతున్నాయి. అలానే ఒళ్లు నొప్పులు, నీరసం ఎక్కువగా ఉంటున్నది. లక్షణాలు బయటపడగానే కొంతమంది ప్రైవేటుగా ఆర్‌టీపీసీఆర్/యాంటిజెన్ టెస్టులు చేయించుకుంటున్నారు. పాజిటివ్ అని తెలియగానే చాలావరకు హోం ఐసోలేషన్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలో కరోనా ఎప్పుడు తమ దేహం నుంచి వెళ్లిపోతుందానని అదేపనిగా ఎదురు చూపులు చూస్తున్నారు. కరోనా పాజిటివ్ వచ్చింది.. హోం ఐసోలేషన్‌లో ఉంటూ మందులు వాడుతున్నారు.. అయితే నెగెటివ్ రిపోర్టు కోసం తరచూ టెస్టులకు వెళ్తున్నారు. తమకు నెగెటివ్ రిపోర్టు ఎప్పుడు వస్తుందానని కళు కాయలు కాసేలా ఎదురు చూస్తోన్నారు. వారంలో రెండు మూడు సార్లు పరీక్షలు చేయించుకుంటున్నా నెగెటివ్ రిపోర్టు రాలేదని మానసిక ఆందోళనకు గురౌతున్నారు. కొందరికైతే నాలుగు వారాలైనా ఇంకా పాజిటివ్ రిపోర్టులే వస్తోండటంతో వారు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇందుకోసం ప్రతీసారి కరోనా టెస్టు చేయించుకునేందుకు రూ.1,500 అయినా ఏమాత్రం వెనకాడటం లేదు. వారం నుంచి రెండు వారాల వ్యవధిలో కొంతమంది రెండు, మూడు సార్లు టెస్టులు చేయించుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. ఆస్పత్రిలో కోలుకొని డిశ్చార్జి చేసిన వ్యక్తికి కూడా మూడు వారాల తర్వాత టెస్టు చేస్తే అదే పాజిటివ్ వచ్చింది. దాంతో తమకు నెగెటివ్ రిపోర్టు ఎప్పుడు వస్తుందా అని వారు తీవ్రంగా మథనపడుతున్నారు. ఫస్టు వేవ్‌లో సైకియాటిస్టుల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి ధైర్యం చెప్పించిన అధికారులు ఇప్పుడు ఆ విధానానికి ఎందుకనో స్వస్తి చెప్పారు. ఇది కూడా ఎక్కువసార్లు బాధితులను టెస్టులు చేయించుకునేందుకు ప్రేరేపిస్తున్నట్లు సమాచారం.